**1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!**

"ఏమండీ ఇది చూశారా" అంటూ ఆవాటి దినపత్రికను అందించింది సుశీల అప్పుడే నిద్రలేచిన భర్తకు.


"ఏంటో విశేషం" అంటూ అందుకున్నాడు సూర్యారావు.

మొదటి పేజలోనే సావుభాగం ఆక్రమించుకున్న ప్రకటనపై అతని చూపు పడింది.

"ఇంటి దగ్గర కూర్చొని ఇలా నిరాశగా మాట్లాడితే ఏం లాభముండీ. ఓ సారలా వెళ్ళి కనుక్కోండి మన బాబు అదృష్టం ఎలా వుందో!"

"సరేలే నీ తృప్తి కోసమయినా వెళ్ళొస్తాను" అన్నాడు లేచి బాత్‌రూం వైపు నడుస్తూ.

ఆఫీసుకు బయల్దేరేముందు కూడా సుశీల మరోసారి జ్ఞాపకం చేసింది భర్తకు- ఆ కాన్వెంటు స్కూలుకు వెళ్ళిరమ్మని.




"మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మా విద్యా సంస్థ పూల బాట ఏర్పరుస్తూంది" అనే వాక్యంతో మొదలయిందా ప్రకటన. దానికింద అట్టహాసంగా ఉన్న ఓ బిల్డింగ్ ఫోటో కూడా ఉంది. పచ్చని చెట్ల ప్రాంగణంలో, ప్రశాంత వాతావరణంలో, అధునాతన బోధనా పరికరాలతో నెలకొల్పబడిన తమ కాన్వెంటు స్కూలు కిండర్‌గార్డెన్‌తో ప్రారంభమవుతుందని, అడ్మిషన్లు 'ఫుల్ స్వింగ్' లో ఉన్నాయనీ, తమ పిల్లల అభివృద్ధిని కాంక్షించే తల్లిదండ్రులు వెంటనే ప్రిన్సిపాల్‌ను సంప్రదించవలెనని ఆ ప్రకటన సారాంశం.

అన్ని కాన్వెంటు స్కూళ్ళకు ఉన్నట్లుగానే దీని పేరులో కూడా "సువాసన" ఉంగి. అయినా తమ పిల్లల అభివృద్ధిని కాంక్షించని తల్లి దండ్రు లెవరుంటారని? తనలోనే చిన్నగా నవ్వుకుంటూ, "ఇటువంటి స్కూళ్ళల్లో సీట్లు దొరకడం చాలా కష్టం సుశీలా" అన్నాడు నిరాసక్తిగా.

ఆ మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో పైకిలుపై స్కూలు అడ్రసు పట్టుకొని వెళ్ళాడు సూర్యారావు! ఆవరణ అంతా చాలా సందడిగా ఉంది. అయితే పేపర్లో ప్రకటించినట్లుగా పచ్చనిచెట్ల చల్లని నీడలు కానీ, ప్రశాంత వాతావరణం కానీ కనిపించలేదు. అధునాతన బోధనా పరికరాల మాట దేవుడెరుగు కానీ స్కూలు భవనం ఏదో నవాబుల కాలం నాటిదయినా పైకి మాత్రం ఎంతో డాంబికంగా ఉంది.

అప్లికేషన్ ఫారాలు అమ్మే కౌంటర్ దగ్గర జనం పెద్ద లైనులో ఉన్నారు. చాలా మంది తనలాంటి వారే! క్లార్కు సూర్యారావులే!!

తనూ వెళ్ళి లైనులో నిలబడ్డాడు. ఒక్కో ఆడ్మిషన్ ఫారం ధర పదిరూపాయలనేసరికి గుండె గుభేలుమంది. ఓసారి జేబు తడుముకున్నాడు. షర్టుజేబులోని నోట్లూ, ప్యాంట్ జేబులోని చిల్లర మొత్తం కలిపి పది రూపాయల పైనే ఉన్నాయి. పరవాలేదు!

స్కూల్లో కేవలం వంద సీట్లకే అడ్మిషన్లున్నాయనీ, ఇప్పటికే అప్లికేషను ఫారాలు దాదాపు వెయ్యి అమ్మకమైపోయాయనీ లైనులోని జనం మాటల సందర్భంలో తెలుస్తున్నప్పుడు ఎందుకు అనవసరంగా విలువైన పది రూపాయల్ని వృధా చేయడం అనీ వెళ్ళిపోదామనుకొని, భార్య జ్ఞాపకం వచ్చి, ఊహల్లో చిన్నారి బాబు కాస్తా సూటు బూటులో ఆఫీసరుగా దర్శనమిచ్చేసరికి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

నిజానికి అక్కడున్న వారందరి కళ్ళలోనూ తమ పిల్లల గురించిన సుందర స్వప్నాలే వున్నాయి.

అప్లికేషన్ ఫారం కొనుక్కొని ఓమారు చదివేసరికి కళ్ళు తిరిగినంత పనయింది సూర్యారావుకు. తన కొడుకు కిండర్ గార్టెన్‌కు అయ్యే ఖర్చు తను డిగ్రీ చదివినప్పుడు కూడా కాలేదనిపిస్తుంది.

నెలకు ఫీజు యభై రూపాయలు! అడ్మిషను ఫీజు రెండువందల రూపాయలు!!

నాల్గు జతల టెరికాటన్ దుస్తులుండాలట. రెండు జతల బూట్లు. అంతే కాకుండా శనివారంనాడు ప్రత్యేకంగా తెల్లదుస్తులజత-తెల్ల కాన్వాసు బూట్లు!

ఇంకో విషయం అతన్ని మరింత కలవరపరిచింది— తల్లి దండ్రులు తప్పనిసరిగా ఇంగ్లీషు మాట్లాడగలిగే సామర్థ్యం గలవారై ఉండాలట! అంతే కాకుండా తమ ఇంటిలో టెలిఫోన్ సౌకర్యం తప్పక ఉండాలట. టెలిఫోన్ ఎందుకంటే పిల్లల్ని మధ్యాహ్నం పూట తల్లితో ఇంగ్లీషులోనే మాట్లాడిపించి ఇంగ్లీషు భాషా ప్రవీణుల్ని చేస్తారట!!

ఈ అట్టహాసమూ, ఆర్భాటమూ చూసేసరికి అకస్మాత్తుగా ఆ స్కూలుపై అంతులేని నమ్మకం ఏర్పడిపోయింది సూర్యారావుకి. ఇందులో తన కొడుకు చదివితే నిజంగానే ఎంతో గొప్పవాడవుతాడన్న విశ్వాసం కలిగింది.

అదీగాక, సూర్యారావుకు చిన్నప్పటి నుంచైనా, ఇప్పుడైనా ఇంగ్లీషులో మాట్లాడేవారిని అబ్బురంగా చూసే అలవాటుంది. కారణం అతడు తన చదువునంతా తెలుగు మీడియంలోనే వెలగబెట్టడం. ఇప్పటికీ అతను ఇంగ్లీషులో తప్పుల్లేకుండా రాయగలడేమో కానీ పెదవి విప్పి కనీసం ఒక్క ఇంగ్లీషు ముక్కయినా మాట్లాడలేడు. అందువల్ల, అతను ఆఫీసరు ముందూ, ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడే సహోద్యోగుల ముందు ఎంతో కాంప్లెక్సుతో తనను తనే కించపరచుకుంటాడు. ఒక్కోసారి చీదరించుకుంటాడు.

అందుకే మొదటగా కొడుకు పుట్టినప్పుడే అనుకున్నాడు—కనీసం వాడయినా ఇంగ్లీషులో మాట్లాడుతుంటే విని మురిసిపోవాలని.

కాని ఈ స్కూల్లో అడ్మిషన్ దొరికే ఆశ ఏకోశానా కనిపించడం లేదు. ఏ అర్హతా లేదు తనకు అడ్మిషన్ ఇవ్వమని అడగడానికి.

నీరసంగా, సాలోచనగా బయటకు నడు

మా అభిమానులకు దసరాశుభాకాంక్షలు!




ఇది మీకు చాలా ఉపయోగం

మీకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో స్త్రీ కొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పరిశ్రమలకు లాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్నిమతాల వివాహ, విడాకుల నిబంధనలు, స్త్రీ పురుషుల ఆస్తిహక్కులు, పెద్దవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు దరఖాస్తు ఎలా వ్రాయాలి, ఇండ్ల స్థలాలకు ఎలా ధరఖాస్తు పంపాలి, లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధ రూల్సు, వాటినుంచి రక్షణ వివరాలు, మీరు తెలుసుకోదగిన అనేక చట్టాల వివరాలు, నోట్సు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటీషన్లు, ఫిర్యాదులు ఉత్తరాలు ఎలా వ్రాయాలి వాటి వివిధ నమూనాలు అందున్నాయి. సుమారు 300 పేజీల పుస్తకం. ధర రూ. 12. వి.పి. పోస్టుఖర్చు రూ. 3. అదనం. దేశసేవ ప్రచురణలు, నెం. 2, ఇందిరానగరు, వెంగళరావునగరు టాంకుబండ హైదరాబాదు-500890కు. మీ ఉపయోగానికి వ్యవహారదర్శిని పుస్తకం ఒకటి వి.పి. పోస్టుద్వారా మాకు పంపించమని నేడే ఉత్తరం వ్రాయండి.

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి!



చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు మొ॥ సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 6-30 గం॥ వరకు.

ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి. 9 గం॥ వరకు.

డాక్టరు. డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్

పార్కురోడ్, గుడివాడ–521 301. ఫోన్ : 522 హాస్పటల్, 540 నివాసం.

స్తున్నప్పుడు తన ప్రక్కనే వస్తున్నవారు మాట్లాడుకుంటున్న మాటలు అతనిలో అడుగంటిపోయిన ఆశను చిగురింప జేశాయి.

"ఈ రూల్సు అన్నీ కాగితాలపైనే గురూ! చెవులకింపైన రికమండేషన్, కనులకింపైన డొనేషనుంటే చాలు-చాలా ఈజీగా సీటు దొరికిపోతుంది."

అప్పుడు జ్ఞాపకం వచ్చాడు రాజారాం సూర్యారావుకు. రాజారాం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో గుమాస్తాయే అయినా కీలకమైన సీటులో ఉన్నవాడు!

రాజారాం జ్ఞాపకం వచ్చాక తన కొడుక్కు సీటు లభించినట్లేనన్న ఆనందం కలిగింది సూర్యారావుకు. ఆ ఆనందంలో వెనుదిరిగి స్కూలు వంక సంతృప్తిగా చూశాడు. కాని ఆ వెంటనే 'అటువంటి పాతకాలపు బిల్డింగుల్లో స్కూళ్లు పెట్టడానికి ఎందుకు అనుమతిస్తారో?' అనుకుంటూ బయటకు నడిచాడు. అతని అనుమానానికి రాజారాం దగ్గర జవాబు లభించింది సూర్యారావుకు.

* * *

## సగం రోజుకు పి.ఎల్. పెట్టేసి రాజారాం దగ్గరకు బయల్దేరాడు. కానీ, సీట్లో రాజారాం లేడు.

ఓ గంట నిరీక్షణ తరువాత నింపాదిగా వస్తూ కనిపించాడు. అతన్ని ఎవ్వరూ గుమాస్తా ఉద్యోగం చేసున్నాడనీ, తొమ్మిది వందల జీతం మాత్రం వసుందనీ అనుకోరు. ఆకారంలోనూ, ప్రవర్తనలోనూ నెజిటెడ్ ఆఫీసరు దర్జా కనిపిస్తుంది.

"ఏంటి గురూగారూ ఇలా వచ్చారూ?" అంటూ సాదరంగా పరామర్శించాడు. ప్యూనును పిలిచి రెండు కాఫీలు పట్రమ్మని పురమాయించాడు.




విషయం చెప్పాడు సూర్యారావు.

"అరే ఈ విషయం ఒక నెల ముందుగా చెప్పి ఉంటే మీ పని చాలా ఈజీగా జరిగిపోయేది. దాని పర్మిషన్ ఫైల్ నా చేతుల ద్వారానే వెళ్ళిపోయింది. అయినా ఇప్పటికైనా మన మాట కాదనడనుకుంటా ఆ ప్రిన్సిపాల్. కాఫీ త్రాగిన తర్వాత ఫోన్ చేద్దామండీ!"

సీటు దొరికినట్లుగానే సంబరపడిపోయాడతను. మాటల్లో తన అనుమానం వెలిబుచ్చాడు.

"మీకో విషయం చెప్పేదా గురూగారూ, మీరన్నట్లుగానే ఓ స్కూలుకు పర్మిషన్ ఇవ్వాలంటే మా దగ్గిర కొండవీటి చాంతాడంతటి రూల్సు లిస్టుంది. కాని ఆ నియమాల్ని తూ.చ. తప్పకుండా పాటిస్తే ఇప్పుడున్న స్కూళ్ళల్లో తొంభై శాతం మూత పడాల్సిందే. ఒకవేళ మేం పర్మిషన్ ఇవ్వలేదనుకోండి. వాళ్ళు డైరెక్టుగా ఎడ్యుకేషన్ మినిస్టర్ దగ్గరున్నండే ఒత్తిడి తీసుకురాగలరు. అందుకే మేం చూసీ చూడనట్లుగానే పర్మిషన్లిచ్చేస్తుంటాం."

కాఫీ వచ్చింది. త్రాగుతూ "మేం మామూలుగా ఎవ్వరికీ చెప్పని వ్యాపార రహస్యమొకటి చెబుతా వినండి. ఆ ప్రిన్సిపాల్ తన ఆ కాన్వెంటు స్కూల్ పర్మిషన్‌కోసం మాకు సమర్పించుకున్న నైవేద్యం ఎంతో ఊహించగలరా...." అంటూ ఆ 'ఎంతో'ను చెప్పాడు.

వింటున్న సూర్యారావుకు గొంతులోని కాఫీ భగ్గున మండింది.

"అంత మొత్తమా?" కాసేపటికి తేరుకొని ఆశ్చర్యంగా అడిగాడు.

"అతనికొచ్చే ఆదాయంతో పోల్చుకుంటే అది తక్కువే లెండి. అయినా ఆ మొత్తాన్ని అన్ని వాటాలుగా విభజించి పంచుకుంటే ఎంతొస్తుంది లెండి" అంటూ పెదాలు చప్పరించేశాడు "ఈ రోజుల్లో ఇటువంటి కాన్వెంటు స్కూళ్ళు పెట్టడమంత మంచి బిజినెస్ మరొకటి లేదంటే నమ్మండి...."

అక్టోబర్ 15 విడుదలలు
శ్రీ విజయలక్ష్మి వారి విజయదశమి నవమాలికలు!
వాసిరెడ్డి సీతాదేవి... వెన్నెలమండుతోంది. రు12.00
డా॥ సి. ఆనందారామం .. మబ్బువిడిపోయింది. రు13.00 | యద్దనపూడి సులోచనారాణి.. ప్రియబాంధవి. రు13.00
కొడాలి సాంబశివరావు.. ముత్యాలజల్లు ........ రు14.00 | ఎం. డి. సౌజన్య ........ స్వప్నతరంగాలు. రు13.00
శ్రీ విజయలక్ష్మి పబ్లికేషన్స్ ఏలూరు రోడ్. opp. హనుమానపేట. విజయవాడ-2
FRIENDS

# పెళ్ళికి మంగళం పాడిన మంగళ

జీవితంలో ఒక స్థిరత్వం లేకుండా అనేక ఎదురు దెబ్బలు తిని సంసార జీవితంలో సుఖం, శాంతి లేకుండా పోయింది మాజీ సినీ నటి మాలతీదేవికి.

ఆమె జీవిత కాలంలో ఒక నిర్మాతతో, ఒక డైరెక్టరుతో, ఇద్దరు సహనటులతో, ఒక పారిశ్రామిక వేత్తతో-ఒకళ్ళ తరువాత వొకళ్ళతో సంసారం సాగించి, చివరికి ఇమడలేక విసిగిపోయి విడాకులు తీసుకుంది.

అందుకే మాలతీదేవి తన ఏకైక కుమార్తె మంగళను సినిమా రంగానికి పంపలేదు. ఆ అమ్మాయికి చదువు చెప్పించి, ఆ అమ్మాయి ప్రేమించిన యువకుడికే ఇచ్చి వివాహం చేసి కొత్త దంపతులకు కాశ్మీర్ హనీమూన్ ట్రిప్ ఏర్పాటుచేసింది.

అయితే మాలతీదేవి ఊహించని విధంగా వారం తిరగకుండానే చిరునామా సరిగా లేని ఉత్తరంలా తిరిగి వచ్చింది మంగళ!

మాలతీదేవి ఆశ్చర్యపడుతూ.... "ఏమయిందమ్మా?.... మీ ఆయన ఏడీ?" అడిగింది కంగారుగా.

"ఏం చెప్పమంటావు మమ్మీ! హనీమూన్‌కు కాశ్మీర్ వెడితే అక్కడ సినిమా షూటింగ్‌కని ఔట్‌డోర్ యూనిట్ ఒకటి వచ్చిపడింది!"

"ఆ వస్తే....!?"

షూటింగ్ ఎప్పుడూ చూడలేదు. వెళ్ళదాం అని పట్టుబడితే సరేనని వెళ్ళాం! మొన్నటి దాకా నీ ప్రక్కన చెలికత్తె పోర్షన్లు వేసిన చండి ఈతకొడుతూ సరస్సులో ప్రమాదవశాత్తు మునిగిపోయే దృశ్యముంది."

"ఆఁ ఉంటే!?"

"పెళ్ళినాడు పరస్త్రీ వంక కన్నెత్తి చూడనని ప్రమాణంచేశాడు మా ఆయన- గుర్తుందిగా....?" అడిగింది మంగళ.

"ఆ.... అవును.... అయితే!?"

"ఇంకా అయితే అంటావేమ్మా....!! చండి సరస్సులోపడి నిజంగా మునిగిపోతే యూనిట్ అంతా నోరు తెరచుకుని చూస్తూ వుంటే తగుదునమ్మా అంటూ ఈయన నీళ్ళలోకి దూకి ఆమెను బయటికెత్తు కొచ్చాడు. తీరా చూస్తే చండికి వంటిమీద నూలు పోగులేదు. అందుకే విడాకులిచ్చి వచ్చాను." అంది మంగళ.

—బీబీజాన్

మన విద్యా వ్యవస్థనంతా "బిజినెస్" అనే ఓ చిన్న మాటలో తేల్చిపారేశాడు రాజారాం.

"కూర్చోండి. బయటికెళ్ళి కాఫీ తాగి వెళ్దా మెందుకు. మా ఆఫీసరు రూం నుంచే ఫోన్ చేస్తాను" అని లేచివెళ్ళి అయిదు నిమిషాల్లో తిరిగి వచ్చాడు.

అతనివంక ఆత్రంగా చూశాడు సూర్యారావు.

"మీ అబ్బాయి అదృష్టవంతుడే లెండి. ఎంతో గట్టిగా అడిగినమీదట ఎలాగైతేనేం ఒప్పుకున్నాడు. కానీ...."

"ఇంకేంటీ...." ఆరాటంగా అడిగాడు.

"డొనేషన్ విషయంలో మాత్రం చాలా పట్టుదలగా ఉన్నాడు. టెలిఫోన్ సౌకర్యం లాంటివేవీ మీ ఇంట్లో లేనందువల్ల మొదట అడ్మిషన్ ఇవ్వడానికే వీలులేదన్నాడు. మీరు నాకు బాగా కావల్సినవారనీ, అడ్మిషన్ ఇవ్వక తప్పదనేసరికి ఒప్పుకున్నాడు."

"డొనేషన్ ఎంతేంటి?"

"అయిదు వందలేనట." చాలా సులభంగా అన్నాడు రాజారాం.

గుండెల్లో అయిదు వందల టన్నుల బరువున్న రాయి పడ్డంత భావన!

"అంటే ఫీజులవీ కలుపుకునా....?" ఎలాగో గొంతు పెగల్చుకొని అడిగాడు.

"ఛ ఛ ఫీజులు ఫీజులే. డొనేషను డొనేషనే! రేపుదయం డబ్బు తీసుకొని వెళ్ళి ప్రిన్సిపాల్‌కు నా పేరు చెప్పండి. రేపు వుదయం నేను మరోసారి ఫోన్ చేస్తాను లెండి."

రాజారాంకు కృతజ్ఞతలు చెప్పి, సీటు లభించిందన్న ఆనందం మాట అటుంచి, అదో రకమైన నిర్లిప్త భావనతో బయటకు నడిచాడు సూర్యారావు.

* * *

అడ్మిషన్ ఫీజు, డొనేషన్, బట్టల ఖరీదు, బూట్ల ఖరీదు అంతా కలిపి వెయ్యి రూపాయల దాకా ఖర్చవుతుందని లెక్కేసి చెప్పేసరికి "హమ్మో" అంటూ గుండెపై చేయి వేసుకుంది సుశీల. ఎంత అన్యాయం! అయిదేళ్ళయినా నిండని పిల్లాడి చదువు ఖర్చు మొదటే వెయ్యి రూపాయలా?"

"ప్చ్. ఇంకేదయినా మన తాహతుకు తగ్గ స్కూల్లో చేర్పిద్దాంలే. ఏం చేద్దాం."

"అయ్యో, అలా అంటారేం. మన బాబు అదృష్టం కొద్దీ అంత మంచి స్కూల్లో సీటొస్తుంటే ఇంకేదో చెత్త స్కూల్లో చేర్పిస్తానంటారేం!?" కోపం, ఆశ్చర్యం మిళితమైన స్వరంతో అడిగింది.

"నీకేమన్నా పిచ్చా! వెయ్యి రూపాయలంటే మాటలా? ఈ పరిస్థితుల్లో అంత డబ్బు ఎక్కడ్నుంచి తేను. అయినా నెల నెలా యాభై రూపాయల ఫీజు గురించికూడా ఆలోచించాలిగా."

"ఆ యాభై రూపాయల గురించి నాకొదిలేయండి. సినిమాలు చూడటం లాంటివి, ఇంకేమైనా అనవసరపు ఖర్చులు తగ్గించుకుందాం. మనబాబు భవిష్యత్తు కోసం ఏం చేయడానికైనా సరే" దృఢచిత్తంగా అందామె.

"నాకూ లేదా మనవాడు బాగా చదువుకోవాలని. కాని ఇప్పటికిప్పుడు వెయ్యి రూపాయలు ఎక్కడ్నుంచి తేగలం" నిరాశగా అన్నాడతను.

ఓ నిమిషంపాటు ఇద్దరిమధ్యా మౌనం!

"ఓ పని చేయండి. పసుపుతాడు వేసుకోవడానికి నేనేం సిగ్గుపడను కానీ ఈ పుస్తెలతాడు పెట్టి వెయ్యి రూపాయలు తీసుకురండి. నెలనెలా ఎలాగో కష్టపడి మెల్లిగా తీర్చి విడిపించుకుందాం" అంటున్న భార్య వంక కొత్తగా చూశాడు సూర్యారావు.

నిజమే! సుశీల ఆ క్షణాన తనకు తెలియకుండానే తను మారిపోయింది. కన్నపిల్లల కోసం సర్వస్వాన్ని త్యాగం చేయడానికైనా వెనుదీయని తరతరాల మాతృమూర్తి ఆమె ఇప్పుడు!! ఆమె కళ్ళనిండా తన బాబు బంగారు భవిష్యత్తు గురించిన సుందర స్వప్నాలున్నాయి. ఇప్పుడు తనేం చెప్పినా వినే స్థితిలో లేదనుకున్నాడు సూర్యారావు.

* * *

## స్కూలు ప్రారంభోత్సవం చాలా బ్రహ్మాండంగా జరిగింది.

పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల కాగితాలతో, లైట్లతో కళకళలాడుతోంది.

అయిదేళ్ళలోపు పసిపాపలంతా పాల బుగ్గల అమాయక వదనాలతో, అందంగా ఉన్న ఒకేరకం డ్రెస్సులో సరయిన వరుసల్లో నిలబడి ఉన్నారు. మరోవంక షామియానా క్రింద తల్లిదండ్రులంతా సీట్లల్లో కూర్చుని తమ తమ సంతానంవంక అబ్బురంగా చూసుకుంటూ రంగురంగుల కలల్లో తేలిపోతున్నారు.

సూర్యారావు, సుశీలలకయితే ఊహా ప్రపంచంలో తమ బాబు కలెక్టరులానే కనిపిస్తున్నాడు.

విద్యాశాఖామాత్యుల వారు రిబ్బన్ కత్తిరించి కరతాళ ధ్వనుల మధ్య ప్రారంభోత్సవం గావించి- 'ఇలాంటి పాఠశాలలు ఇంకెన్నో ప్రారంభం కావాలని డొనేషన్లను త్వరలో రద్దుచేస్తామని- అరిగి

పోయిన రికార్డు డైలాగును వల్లించి వెళ్ళిపోయారు.

తమ గుండెల మీద నుంచి ఏదో బరువు దింపుకున్నట్లుగా. ఇక తమ పిల్లలు పెద్ద పెద్ద ఆఫీసర్లు అయిపోయినట్లుగా భావించుకుంటూ నిశ్చింతగా తిరిగి వస్తున్నారు తల్లిదండ్రులు. వాళ్ళతో బాటే సూర్యారావు, సుశీలలూను.

* * *

ఆ రోజు సరిగ్గా పది గంటలకు మొదలైంది వర్షం.

ఆపరకే స్కూలుకు వచ్చేశారు పిల్లలంతా. అలా మొదలైన వర్షం ఎడతెరపి లేకుండా పడుతూనే ఉంది.

మధ్యాహ్నం దాటినా వర్షం తగ్గక పోయేసరికి ప్రిన్సిపాల్‌లో కంగారు మొదలైంది. వర్షానికి టెలిఫోన్ కూడా పని చేయడంలేదు. ఇళ్ళ దగ్గరున్న మాతృమూర్తులు తమ పిల్లలు ఈ వర్షంలో ఎలా వస్తారా అని ఆలోచిస్తున్నారు. 'స్కూలు రిక్షాల్లోనే వస్తారుగా. అయితే కాస్త తడుస్తారు' అని ఆ వెంటనే సరిపెట్టుకుంటున్నారు.

వర్షం పడే విధానాన్ని రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. మొదటి రకంది ఉధృతంగా కొంతసేపు కురిసి మరికొంతసేపు మధ్యలో వ్యవధినిచ్చి మళ్ళీ ఉధృతంగా కురుస్తుంది. చెరువుల్లోకి నీళ్ళు రావాలనుకునే వ్యవసాయదారులు ఇలాంటి వర్షాన్ని కోరుకుంటారు. రెండో రకం వర్షం ముసురుగానే కురుస్తున్నా ఒకే మోస్తరుగా, ఎడతెరిపిలేకుండా చాలా సేపటిదాకా కురుస్తూనే ఉంటుంది. దుక్కి దున్నడానికి భూమి తడవాలని కోరుకునే వ్యవసాయదారులు ఈ రకం వర్షాన్ని "నాన్పుడు వాన"గా పేర్కొంటారు. అయితే మట్టి ఇళ్ళు గలవారు మాత్రం ఈ నాన్పుడు వానకు ఎంతో భయపడతారు.

## మౌనగానం

మృదు మధుర సంగీతమంటే
మృదంగాల ధ్వనులంటే
సముద్రతీర అలల విన్యాసాలంటే
బాపు గీసే బొమ్మలంటే
శ్రీశ్రీ గీతాలంటే—సహజంగా
నాలో ఏదో స్పందన, నవభావన !
అలాగే
అంతగా ఉప్పొంగే ఆనందం
మరోదానిలోనూ నాకుంది !
అదే నా మౌనం !
నిశ్శబ్ద అంతరంగ గానం !!

—సుశీల

సరిగ్గా ఈ రోజున అదే 'నాన్పుడువాన' కురుస్తోంది. తరాలక్రింద నిర్మించబడిన ఆ స్కూలు బిల్డింగు గోడల్నుంచి చెమ్మ ఊరుతోంది. పైకప్పు సైతం నాని చెమ్మగిల్లుతుంది.

ప్రిన్సిపాల్‌లో వణుకు మొదలైంది. అసలా బిల్డింగు అద్దెకిచ్చేప్పుడే దాని యజమాని చెప్పాడు— "వద్దండి. అది స్కూలు పెట్టడానికి పనికిరాదు. పైకి అలా కనిపిస్తుంది కాని పూర్తిగా శిథిలమైపోయింది. అటువంటి బిల్డింగులో స్కూలు పెట్టడానికి పర్మిషన్ కూడా ఇవ్వరు."

"పర్మిషన్ విషయం నేను చూసుకుంటాను గానీ అద్దె విషయం సెటిల్ చేయండి. వచ్చే వేసవిలో రినోవేషన్ చేయిద్దాం" అని ఒప్పించాడు ప్రిన్సిపాల్.

మూడున్నరకు స్కూలు వదిలిపెడతారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన రిక్షాలు మూడు గంటలనుంచే రావడం మొదలుపెడతాయి కాని వర్షం కారణాన అవి వస్తున్న జాడ లేదు. నిమిషానికోమారు గడియారం వంకా, పైకప్పు వంకా చూస్తున్నాడు ప్రిన్సిపాల్.

మూడుంబావు ప్రాంతంలో ఒక్కసారిగా ఆ పురాతన భవనపు గోడలు కదిలినట్లయినాయి. ఆ వెంటనే వెనుకవైపు గదుల నుంచి దడదడ మన్న శబ్దం వినిపించింది. ఆ శబ్దంలో పసిపిల్లల ఆర్తనాదాలు కలిసిపోయాయి.

మిగతా గదుల నుంచి పిల్లలు, టీచర్లు పరిగెత్తుకు రావడానికి ప్రయత్నిస్తున్న సందడి మొదలయింది. కంగారుగా ప్రిన్సిపాల్ లేవబోయాడు. కానీ అప్పటికే ఆలశ్యమైపోయింది ! భవనమంతా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది!!

నూట యాభై మంది తల్లి దండ్రులు నిర్మించుకున్న సుందర స్వప్నాలూ, రంగు రంగుల ఊహలూ, బంగారు భవిష్యత్తులూ అన్నీ ఆ పురాతన భవనపు శిథిలాలలో—

దయనీయంగా!
భయానకంగా!!
భీభత్సంగా!!!

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విశేషనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
1TGA




విమల్ వస్త్రాలు. ప్రపంచప్రసిద్ధ సర్వోత్కృష్ట
వస్త్రాలతో సరితూగ గలిగేవి.
సూటింగ్స్, షర్టింగ్స్, చీరెలు,
డ్రెస్ మెటీరియల్స్ క్రొత్త
రకాలు లభ్యం. రండి,
మీడబ్బుకు నిజమైన
విలువ పొందండి.
VIMAL
ఆరాధన
యం.జి.రోడ్,
కొత్తగూడెం,
ఫోన్: 32.